# సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్ బృందం రాక

## ఘన స్వాగతం పలికిన పోర్టు యాజమాన్యం




విశాఖపట్నం, మార్చి17(ఆంధ్రప్రభ): సిఐఎస్ఎఫ్ 56వ రైజింగ్ డే ను పురస్కరించుకొని విశాఖ నగరానికి చేరు కున్న కోస్టల్ సైక్లోథాన్ -2025 బృందానికి విశాఖ పోర్టు అధికార యంత్రాంగం సోమవారం సాయంత్రం ఆర్కేబీచ్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం. అంగముత్తు మాట్లాడుతూ, ఈ ఏడాది సైక్లోథాన్ థీమ్ సేఫ్ కోస్ట్, ప్రాస్పరస్ ఇండియా అని తెలిపారు. ఈ సైక్లోథాన్ భారత తూర్పు, పడమటి తీర ప్రాంతాలను కవర్ చేస్తూ 6553 కిలోమీటర్ల తీర రేఖను పూర్తి చేయనుందన్నారు. ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలకు జాతీయ భద్రతపై అవగాహన కల్పించడం, ఉగ్రవాదం, మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, స్పోటక పదార్థాలు వంటి ప్రమాదాలపై చైతన్యం కల్పించడం, తీర భద్రతను మెరుగుపరిచేందుకు స్థానిక సమాజం, భద్రతా సంస్థల మధ్య సమన్వయాన్ని పెంపొందించడంతో పాటు, యువతలో మాదకద్రవ్యాల వినియోగ ప్రమాదాలు, తీర ప్రాంత భద్రత ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి . విశాఖ నగర ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున సైక్లోథాన్-2025 ను వీక్షించి ప్రోత్సహించారు.ఈ బృందం మంగళవారం ఉదయం ఆరు గంటలకు విశాఖ నుంచి బయల్దేరి ఇతర ప్రాంతాలకు వెళ్లనున్నారు.

# దేశ రక్షణలో భద్రతా దళాలది కీలకపాత్ర

- కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్
- నగరానికి చేరిన సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్ ర్యాలీ




ర్యాలీలో పాల్గొన్న వారితో కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోర్టు చైర్మన్ అంగముత్తు తదితరులు

బీచ్ రోడ్డు, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణలో కేంద్ర భద్రతాదళం కీలకపాత్ర వహిస్తుందని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఆర్కే బీచ్ వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సురక్షిత తీరాలు, సమృద్ధి భారతదేశం నినాదంతో సైక్లోథాన్ ర్యాలీ నిర్వహించారన్నారు. దేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక భద్రత దృష్ట్యా 1969 మార్చి 10న సీఐఎస్ఎఫ్ భద్రతాదళం ఏర్పాటు చేశారన్నారు. సుమారు 2 లక్షలకు పైగా బలగాలు దేశ రక్షణ, అంతర్గత పరిరక్షణలో ముఖ్యప్రాత పోషిస్తున్నాయన్నారు. 25 రాష్ట్రలలో, 358కి పైగా యూనిట్లలో దేశా వాసుల ప్రాణాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను కాపాడుతూ, శాంతిభద్రతలో కీలకంగా మారారన్నారు. ఆరువేల కిలో మీటర్లకుపైగా సముద్ర తీర ప్రాంత ప్రజల్లో దేశ భద్రత, సమైక్యతను పెంపొందిస్తూ, వారితో మమైకమై సైకిల్ ర్యాలీని ఈనెల ఏడో తేదీన పశ్చిమబెంగాల్‌లోని భక్కాలీలో ప్రారంభించారని, ఈ యాత్ర తమిళనాడులోని కన్యాకుమారి వరకు 60 మంది సభ్యులతో సాగుతుందన్నారు. విశాఖ పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు మాట్లాడుతూ  దేశంలో అత్యున్నత ప్రమాణాలు గల భద్రతను అందిస్తున్న పారా మిలటరీ దళం సీఐఎస్ఎఫ్ మహోన్నత ఆశయంతో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తోందన్నారు. జాతీయ భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఉగ్రవాదం, మాదక ద్రవ్యాల నివారణ పై తీర ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా యాత్ర సాగుతోందన్నారు. అనంతరం సైకిల్ ర్యాలీ చేస్తున్న సభ్యులను సన్మానించారు. బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు కార్యదర్శి పి.వేణుగోపాల్, ఎన్‌టీపీసీ (సింహాద్రి) భద్రతా దళం డిప్యూటీ కమాండెంట్ వినీత్‌కుమార్ ప్రభాకర్, సీఐఎస్ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# తూర్పు తీర భద్రతకు సైకిల్ థాన్

విశాఖకు చేరుకున్న
సీఐఎస్ఎఫ్ సైకిల్‌థాన్ బృందం




జ్ఞాపిక అందజేస్తున్న పోర్టు చైర్మన్ అంగముత్తు, చిత్రంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్



ఆర్కేబీచ్ వద్ద సైకిల్‌థాన్‌లో పాల్గొన్న యువతీయువకులు

ఏయూక్యాంపస్/భీమునిపట్నం: దేశ వ్యాప్తంగా తీర ప్రాంతాలగుండా నిర్వహిస్తున్న సీఐఎస్ఎఫ్ సైకిల్‌థాన్ సోమవారం సాయంత్రం విశాఖ చేరుకుంది. ఆర్‌కే బీచ్ వద్ద సైకిల్‌థాన్‌లో పాల్గొన్న సీఐఎస్ఎఫ్ సిబ్బందిని విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు స్వాగతం పలికారు. 50 మంది సభ్యులతో కూడిన ఈ బృందం సీఐఎస్ఎస్ 56వ రైజింగ్ డేని పురస్కరించుకుని సైకిల్ థాన్‌లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంగముత్తు మాట్లాడుతూ సేఫ్ కోస్ట్-ప్రోస్సరస్ ఇండియా' అనే నినాదంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సైక్లిథాన్ తూర్పు, పశ్చిమ తీరాలను కలుపుతూ 6,553 కిలోమీటర్ల తీరరేఖ గుండా సాగుతుందన్నారు. సైకిల్‌థాన్‌లో పాల్గొన్న వారికి కలెక్టర్ ఎం.ఎన్ హరేందిర ప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇదే బృందం భీమిలి తీరంలో కూడా పర్యటించింది. ఈ సందర్భంగా కేంద్ర పారిశ్రామిక భద్రత దళం (సీఆర్‌పీఎఫ్) అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తీర భద్రతలో మత్స్యకారుల పాత్ర కీలకమన్నారు. దేశ రక్షణ, భద్రతా దళాలు ఎన్ని ఉన్నప్పటికీ మొత్తం తీర ప్రాంతాన్ని వారు పర్యవేక్షించలేరని అన్నారు. అయితే ఆయా ప్రాంతాల్లో ఉండే మత్స్యకారులే రక్షకులుగా మారాలన్నారు.

## భీమిలి చేరిన సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్ ర్యాలీ

భీమునిపట్నం, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): సముద్ర తీర ప్రాంత భద్రతపై మత్స్యకారులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు పశ్చిమ బెంగాల్‌లోని భక్కాలీ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన సీఐఎస్ఎఫ్ సైక్లోథాన్ ర్యాలీ సోమవారం మధ్యాహ్నం ఇక్కడకు చేరింది. ఈ సందర్భంగా సన్ స్కూల్ ఎన్‌సీసీ క్యాడెట్లు వారికి బ్యాండ్‌తో ఘనంగా స్వాగతం పలికారు. స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాసరావు, మత్స్యకార నాయకులు గంటా నూకరాజు, మైలపల్లి షణ్ముఖరావు, తదితరులు వారికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతిం



కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ కోస్టల్ సైక్లోథాన్
స్టెంట్ కమాండర్ జి.శ్రీనివాసరావు మాట్లా
అభివృద్ధి చెందుతున్న మన దేశ భద్రతలో
స్ఎఫ్ ఎటువంటి విధులు నిర్వర్తి
తెలియజేయడంతో పాటు తీర ప్రాంత భద్ర
మత్స్యకారులు, ప్రజలు భాగస్వాములను
దుకు వారిని చైతన్యపరుస్తున్నామని పేర్కొ
కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమ
ఏకే అమిత్‌కుమార్, మహాపాత్ర, శ్రీనివాస
మత్స్యకార నాయకులు కె.చిన్నారావు, ఎస్.
వి.సత్యారావు, టి.రాందాసు, ఎన్.రమణ,

## తీరప్రాంత భద్రత లక్ష్యంగా సైక్లోథాన్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: తీరప్రాంత భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సైక్లోథాన్ చేపట్టారు. సోమవారం సాయంత్రం శ్రీకాకుళం నుంచి విశాఖ బీచ్ రోడ్డుకు ఈ ర్యాలీ చేరుకుంది. విశాఖ పోర్టు ఛైర్మన్ అంగముత్తు ర్యాలీ బృందానికి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదం, మాదకద్రవ్యాలు, ఆయుధాలు, పేలుడు పదార్థాలపై అవగాహన కల్పించడం, తీరప్రాంతాల్లో భద్రత మెరుగుపరచడం, స్థానిక సమాజం, భద్రతా సంస్థల నడుమ సమన్వయం పెంపొందించడం ఈ సైక్లోథాన్ ముఖ్య లక్ష్యమన్నారు. అనంతరం సైక్లోథాన్ బృందానికి జీసీసీ జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా పాండురంగాపురం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.





ర్యాలీగా వస్తున్న సైక్లోథాన్ బృందం, జ్ఞాపిక అందజేస్తున్న పోర్టు ఛైర్మన్ అంగముత్తు

## Warm welcome!




Chairperson of Visakhapatnam Port Authority M. Angamuthu welcoming the CISF Coastal Cyclothon-2025 team upon their arrival at RK Beach in Visakhapatnam on Monday

# సిఐఎస్ఎఫ్ సైక్లోథాన్ కు పోర్టు ఘనస్వాగతం

**విశాఖపట్నం(ఎరుకన్యూస్):** విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్‌పర్సన్ డా. ఎం. అంగముత్తు, నేతృత్వంలో సిఐఎస్ఎఫ్ కోస్టల్ సైక్లోథాన్-2025 బృందంలోని 50 మంది సభ్యులకు సోమవారం ఆర్.కె. బీచ్ వద్ద సాదర స్వాగతం పలికారు. సిఐఎస్ఎఫ్ 56వ రైజింగ్ డే ను పురస్కరించుకొని ఈ సైక్లోథాన్ ని ప్రారంభించారు. ఈ సైక్లోథాన్‌ను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మార్చి 7న అరకోణం, తమిళనాడు నుండి వర్చువల్‌గా ఫ్లాగ్ ఆఫ్ చేశారు. ఈ సైక్లోథాన్ మార్చి 31న వివేకానంద రాక్ మెమోరియల్, కన్యాకుమారి వద్ద ముగియనుంది. ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ డా. ఎం. అంగముత్తు మాట్లాడుతూ, ఈ ఏడాది సైక్లోథాన్ థీమ్ సేఫ్ కోస్ట్, ప్రాస్పరస్ ఇండియా అన్నారు. తీర ప్రాంత ప్రజలకు జాతీయ భద్రతపై అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి . విశాఖ నగర ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున సైక్లోథాన్-2025 ను వీక్షించారు. ఈ సైక్లోథాన్ ర్యాలీని మంగళవారం ఉదయం 6గంటలకు విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వద్ద పోర్టు చైర్మన్ ప్రారంభిస్తారు.